గురు వారం
01-06-2023
సంపుటి - 08,
సంచిక - 319
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# అర్చకులకు గౌరవభృతి రూ. 5 వేలకు పెంపు



**హైదరాబాద్, మే 31 (సమ సమాజం):** రాష్ట్రంలోని అర్చకులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల ఇస్తున్న గౌరవభృతిని రూ. 2,500 నుంచి రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచుతున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపన్‌పల్లిలో 9 ఎకరాల స్థలంలో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో బ్రాహ్మణుల సంక్షేమాన్ని ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. బ్రాహ్మణ సదనాన్ని ప్రారంభించుకున్న నేటి శుభ సందర్భంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న మరిన్ని నిర్ణయాలను మీ అందరికీ తెలియజేయడానికి సంతోషిస్తున్నాను అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం బ్రాహ్మణ పరిషత్ ద్వారా వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల ఇస్తున్న గౌరవ భృతిని రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచుతున్నాం. ఈ భృతిని పొందే అర్హత వయసును 75 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు తగ్గిస్తున్నాం అని కేసీఆర్ ప్రకటించారు.ప్రస్తుతం రాష్ట్రంలోని 3,645 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం వర్తిస్తున్నది అని కేసీఆర్ గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మరో 2,796 దేవాలయాలకు కూడా ధూపదీప నైవేద్యం పథకం విస్తరింపజేస్తాం. దీంతో రాష్ట్రంలో 6,441 దేవాయాలకు ధూపదీప నైవేద్యం కింద నిర్వహణ వ్యయం అందుతుంది. ఈ సందర్భంగా మరో శుభవార్త కూడా మీతో పంచుకుంటున్నాను. ఇప్పటి వరకు ధూపదీప నైవేద్యం పథకం కింద దేవాలయాల నిర్వహణ కోసం అర్చకులకు నెలకు రూ. 6 వేల చొప్పున ప్రభుత్వం అందిస్తున్నది. ఈ మొత్తాన్ని రూ. 10 వేలకు పెంచుతున్నామని తెలియజేస్తున్నాను. ఈ నిర్ణయం మీ అందరిని ఎంతో సంతోషపెడుతుందని భావిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.వేద పాఠశాలల నిర్వహణ కోసం ఇస్తున్న రూ. 2 లక్షలను ఇక నుంచి యాన్యువల్ గ్రాంట్‌గా ఇస్తామని తెలియజేస్తున్నాను అని కేసీఆర్ తెలిపారు. ఐటీఎం, ఐఐఎం లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదివే బ్రాహ్మణ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని వర్తింజేసే నిర్ణయం తీసుకున్నాం. అదే విధంగా అనువంశిక అర్చకుల సమస్యలను త్వరలో కేబినెట్‌లో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాను. సనాతన ధర్మ పరిరక్షణ నిలయంగా, వేద పురాణాల ఇతిహాసంగా, విజ్ఞాన సర్వసంగా, వైదిక క్రతువుల కరదీపికగా, పేద బ్రాహ్మణుల ఆత్మబంధువుగా, లోక కల్యాణకారిగా తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో ఈ విప్రహిత వెలుగొందాలని ఆ దేవ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## తరుగు పేరుతో రైతులపై దోపిడీ

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపణలు



2

**జగిత్యాల, మే 31 (సమ సమాజం):** ధాన్యం కొనుగోళ్లలో క్వింటాలుకు అదనంగా తరుగు పేరుతో ఐదు కిలోలు తూకం వరకు ఎక్కువగా వేస్తూ మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. ఆరుగాలం కష్టించి వరి పంట పండించిన రైతులను రైస్ మిల్లర్లు దోచుకుంటుంటే కాపాడాల్సిన అధికార పార్టీ నాయకులు వంతపాడుతున్నారని ఆరోపించారు. తరగు, తప్పు, తాలు, అధిక

## ప్రగతిపథంలో తెలంగాణ

### విమర్శలు మాని కేంద్రంతో పోరాడాలి

### బిజెపినేతలకు వేణుగోపాలాచారి సూచన



3

**హైదరాబాద్,మే 31 (సమ సమాజం):** తెలంగాణ ఏర్పడ్డ తరవాతనే ఒక్కో సమస్యను అధిగమిస్తూ తెలంగాణ ప్రగతి పథంలో సాగేలా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఈ విషయంలో కేంద్రం ఎక్కడా మాకు సహకారం అందించలేదని ఆయన అన్నారు. బిజెపి నేతలు విమర్శలు మాని తెలంగాణ పథకాలకు ఎక్కడ సాయం అందించారో చెప్పాలని మంత్రి డిమాండ్

## విమర్శకులకు అభివృద్దే మా సమాధానం

### దశాబ్ది ఉత్సవాల్లో అభివృద్దిని గమనించండి

### విమర్శలు చేసే వాళ్లు ఇతర రాష్ట్రాల్లో అభివృద్ది చూపాలి

### కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ వేముల



3

**నిజామాబాద్,మే 31 (సమ సమాజం):** నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్‌ఎస్ ప్రభుత్వం వల్లనే అని మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. దశాబ్ది ఉత్సవాల వేళ తెలంగాణ ఏం సాధించిందో అని అడిగే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని వివరించారు. తెలంగాణ మోడల్ దేశవ్యాప్తంగా

## రుణమాఫీ పేరుతో మోసం చేశారు: బిజెపి



**ఆదిలాబాద్,మే 31 (సమ సమాజం):** రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరుతో మరోసారి మోసం చేసిందని ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయలశంకర్ విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వక పోగా నిరుద్యోగు లకు భృతి ఇవ్వలేదన్నారు. దళిత బస్తీ దళితులకు ఇతరులకు డబుల్ బెడ్‌రూంలు కట్టించలేదన్నారు. ఫసల్‌భీమా కింద డబ్బులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు.

## బిజెపి ఓటమికి మూడు పార్టీల కుట్రలు

### దమ్ముంటే అన్ని స్థానాల్లో ఎంఐఎం పోటీ చేయాలి

### బిఆర్‌ఎస్ స్టీరింగ్ ఎంఐఎం చేతుల్లోనే ఉంది

### కరీంనగర్‌లో ఎంపి బండి సంజయ్ విమర్శలు



**కరీంనగర్, మే 31 (సమ సమాజం):** బీఆర్‌ఎస్‌కు అండగా ఎంఐఎం ఉందని, బీఆర్‌ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలోనే ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎంఐఎం పార్టీకి హైదరాబాద్ మినహా ఎక్కడా పోటీ చేసే దమ్ము లేదన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి ఎంఐఎం కొమ్ముకాస్తుందని ఆరోపించారు. ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ స్పందించారు. ముస్లింలను ఓటు బ్యాంకుగా మార్చి.. వారి జీవితాలను ఎంఐఎం పార్టీ నాశనం చేస్తోందని ఆరోపించారు. బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీని పెద్దగా చేయాలని బీఆర్‌ఎస్

3వ పేజీలో...

## దమ్ముంటే చైనా మీద సర్జికల్ స్ట్రైక్స్ చేయాలి

### బీజేపీపై అసదుద్దీన్ ఓవైసీ తీవ్ర స్థాయిలో మండిపాటు




**హైదరాబాద్, మే 31 (సమ సమాజం):** హైదరాబాద్ పాతబస్తీలో సర్జికల్ స్ట్రైక్' నిర్వహిస్తామంటూ తెలంగాణ భారతీయ జనతా పార్టీ చీఫ్ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) అధినేత అసదుద్దీన్ ఓవైసీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీజేపీకి దమ్ముంటే చైనా మీద సర్జికల్ స్ట్రైక్స్ చేయాలని ఆయన గట్టి కౌంటర్ ఇచ్చారు. వాస్తవానికి బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు తాజాగా చేసినవి కావు. 2020లో జీహెచ్‌ఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే తాజాగా భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) ఎంఐఎం పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి ఓవైసీ మాట్లాడారు. బండి సంజయ్ తాజా విమర్శలపై పాత విమర్శల్ని జోడిస్తూ "పాతబస్తీలో సర్జికల్ స్ట్రైక్ చేస్తామని అంటున్నారు.. దమ్ము ఉంటే చైనాపై సర్జికల్ స్ట్రైక్ చేయండి" అని అన్నారు. ఓవైసీ, కేసీఆర్ మధ్య రహస్య అవగాహన కుదిరిందనే

3వ పేజీలో...

## ప్రతి ఒక్కరి హృదయాన్ని తడిమే జాయిన్ ఇండియా యాత్ర

### భారత్ జోడో యాత్రకు వెళ్లొద్దని ప్రజలకు బెదిరింపులు

- యాత్రను అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల ప్రయోగం
- ప్రభుత్వం తనకు చాతనైన అన్ని ప్రయత్నాలను చేసింది
- భారత్ జోడో యాత్రను ఆపలేకపోయింది
- ప్రభుత్వ సంస్థల్ని ఉపయోగించి విఫలమయ్యారు
- నేను సామాన్యుడిని.. నేను ఎంపీని కాదు
- శాన్‌ఫ్రాన్సిస్కోలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు



**శాన్‌ఫ్రాన్సిస్కో, మే 31 (సమ సమాజం):** భారత్ జోడో యాత్రకు వెళ్లొద్దని ప్రజల్ని భారతీయ జనతా పార్టీ నేతలు బెదిరించారని, ప్రభుత్వం సైతం యాత్రను అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలను ప్రయోగించిందని కాంగ్రెస్ పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ అన్నారు. అయితే ప్రభుత్వం యాత్రను ఎంత అణచి వేయాలని చూస్తే, యాత్రకు అంత ఎక్కువ మంది ప్రజలు వచ్చారని, ఇది జాయన్ ఇండియా కార్యక్రమమని ఆయన అన్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్.. మంగళవారం సాయంత్రం శాన్?ఫ్రాన్సిస్కోలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వం తనకు చాతనైన అన్ని ప్రయత్నాలను చేసింది. కానీ భారత్ జోడో యాత్రను ఆపలేకపోయింది. ప్రభుత్వ సంస్థల్ని ఉపయోగించి విఫలమయ్యారు. ప్రజల్ని అధికార పార్టీ నేతలు బెదిరించారు, కానీ ఫలితం దక్కలేదు. యాత్రపై వారి ప్రభావం ఏమాత్రం పని చేయలేదు. ఎందుకంటే అది ప్రతి ఒక్కరి హృదయాన్ని తడిమే జాయిన్ ఇండియా యాత్ర. ప్రజలతో మమేకమయ్యేందుకు అవసరమైన అన్ని సాధనాలు బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ నియంత్రణలో ఉన్నందున భారత్ జోడో యాత్ర ప్రారంభమైంది" అని రాహుల్ గాంధీ అన్నారు. "భారత్ జోడో యాత్ర ప్రజల భావనల్ని, మానవత్వాన్ని, గౌరవాన్ని మోసుకెళ్లింది. చరిత్రను అధ్యయనం చేస్తే గురునానక్ దేవ్, గురు బసవన్న, నారాయణ గురు వంటి ఆధ్యాత్మిక నాయకులందరూ దేశాన్ని ఏకం చేసిన విషయాన్ని గుర్తించవచ్చు. మేము అదే చేస్తున్నాం" అని రాహుల్ అన్నారు. భారత్ జోడో యాత్రం 2022 సెప్టెంబరు 7న తమిళనాడులోని కన్యాకుమారి వద్ద ప్రారంభమై సుమారు 3,000 కిలోమీటర్ల పాదయాత్ర అనంతరం జనవరి 30న జమ్మూ కశ్మీర్?లో ముగిసింది. వారం రోజుల పాటు అమెరికాలోని మూడు నగరాల్లో రాహుల్ గాంధీ పర్యటించనున్నారు. షెడ్యూల్ ప్రకారం తొలుత శాన్‌ఫ్రాన్సిస్కోలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ విద్యార్థులతో సమావేశం అవుతారు. అలాగే జూన్ 4న న్యూయర్క్, వాషింగ్టన్, కాలిఫోర్నియాలోని పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అనంతరం జూన్ 10న రాహుల్ పర్యటన ముగుస్తుంది. ఇక జూన్?లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైతం అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 22న మోదీకి అధ్యక్షుడు జోబైడెన్, అమెరికా మొదటి లేడి జిల్ బైడెన్?లు విందు ఏర్పాటు చేస్తారు. రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. బుధవారం శాన్ ఫ్రాన్సిస్కోలో భారతీయులను ఉద్దేశించి ప్రసంగించిన రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్ జోడో యాత్రను ప్రస్తావించారు. ప్రధాని మోడీ దేశంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.. సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు రాహుల్. శాన్ ఫ్రాన్సిస్కోలో మొహబ్బతేన్ షాప్ కార్యక్రమంలో భారతీయులను ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పై విరుచుకుపడ్డారు. ప్రధాని మోడీ అన్నీ తనకే తెలుసని భావిస్తారని రాహుల్ అన్నారు. అంతేకాదు మోడీ శాస్త్రవేత్తలకు శాస్త్రాన్ని వివరించగలరు. అంత ఎందుకు విశ్వం ఎలా పనిచేస్తుందో దేవునికి కూడా వివరించగలరని ఎద్దేవా చేశారు. కొందరికి దేవుడి కంటే ఎక్కువ తెలుసని అనుకుంటారని చెప్పారు. భారతదేశంలో వివిధ భాషలు, వివిధ మతాల ప్రజలు కలిసి జీవిస్తారు. ప్రతిదీ తనకే తెలుసు అని ఒక వ్యక్తి అనుకోవడం తప్పు.. ఇది ఒక వ్యాధి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. మన దేశంలో కొన్ని గ్రూపులు తమకే అన్నీ తెలుసని.. బహుశా దేవుడి కంటే కూడా ఎక్కువే తెలుసు అనుకుంటారని చెప్పారు

3వ పేజీలో...

## సంపాదకీయం

# ఇప్పుడంతా తెలంగాణ మోడల్

తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశాయనే చెప్పాలి. అనేక సమస్యలకు పరిస్కారం చూపారు. అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. 9ఏళ్లు పూర్తయి దశాబ్దంలోకి వెళుతున్న తరుణంలో అనేకానేక కార్యక్రమాలు, వాటి ఫలితాలు మన కళ్లముందున్నాయి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకోవడంతో మంచి ఫలితాలు వచ్చాయి. అనేక సమస్యలు వెన్నాడుతున్నా.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డ తరవాత ప్రధాన సమస్యలకైనా పరిష్కారం దక్కింది. ఇంకా అనేక సమస్యలు ఉన్నాయి. అయితే ఆర్థిక పర మైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు కారణమవు తోంది. ఈ సమస్యలపై కెసిఆర్ దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసా గించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు..పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్క కుండా చేయగలగాలి. విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి. అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయడం లేదు. ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా తీవ్రంగా ఉంటుంది. జూన్ 2న అవతరణ దినోత్సవాలు జరుపు కుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందదుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను ప్రజలు గమనిస్తున్నారు. ఈ పనులన్నీ వారు కోరుకుంటున్నవే. కెసిఆర్ పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచి నందుకు అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న కెసిఆర్ సమృద్ధిగా సమకూర్చు కున్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో గతంలో మునుపెన్నడూ జరగని పనులు జరిగాయని చెప్పుకోవాలి. ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందజేసే మిషన్ భగీరథ, చెరువులను పునరుద్ధరించి వాటిలో పుష్కలంగా నీళ్లు ఉండేటట్టు చూసే మిషన్ కాకతీయ, రెండు పడక గదుల ఇళ్లు, 36లక్షల మందికి అసరా పథకం కింద పెన్షన్లు అందజేత వంటి వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థంగా చేపట్టింది. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటివి కూడా ఎన్నో ఉన్నాయి. అన్నింటికి మించి హరితహారం కార్యక్రమం తెలంగాణకు పెద్ద అసెట్ కానుంది. ఇది పక్కాగా అమలయితే పచ్చదనం వెల్లివిరుస్తుంది. ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఎపిలో శ్రీకాకుళం జిల్లాలో మీటర్లు పెట్టడం మంచిపరిణామం. దీంతో 30శాతం విద్యుత్ ఆదా అయ్యింది. ఈ విషయాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వయంగా ప్రకటించారు. ఈ తరహా విధానం అమలు చేయడంతో మంచి ఫలితాలు రాబట్టారు. మరిన్నిజిల్లాల్లో మీటర్లు పెట్టడం కోసం ప్రయత్నాలు సాగుతున్నాయి. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి లెక్కించుకోవడం అన్నది

అకౌంట బులిటీని తెలియచేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్క తీయాలి. ఏపంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. దీనిని అరికట్టకుంటే బిల్లులు కట్టేవారిపైనే భారం పడుతోంది. ఇదే సందర్భంలో ఖజనాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించు కోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. ఇప్పటికే జీతాలకు, పెన్షన్లకు కష్టంగా మారింది. ఈ క్రమంలో పథకాలను సమీక్షించుకుని కఠిన నిర్ణయాలతో ముందుకు సాగాలి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు చారిత్రక ఘట్టంగా పేర్కొనాలి. స్వాతంత్ర్య వచ్చాక ఇంతటి కీలక నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఆశలను కల్పించ దం వేరు.. వాటిని సాకారం చేయడం వేరు. తెలంగాణ కలను సాకారం చేసిన వ్యక్తిగా ధీరోదాత్త నాయకుడి గా కెసిఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామీని సాకారం చేసే దిశగా సిఎం కెసిఆర్ అడుగులు వేస్తున్నారు. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్ధి లో కీలకం కానుంది. ఇక మరో విశేషమేమంటే సమైక్య రాష్ట్రం అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనేక పథకాలను, చట్టలాను మార్పు చేసుకుంటే తెలంగాణ అస్తిత్వానికి అనుగుణంగా సాగడం అన్నది కెసిఆర్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయంగా చెప్పుకోవాలి.ఇకపోతే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా తెలంగాణ ఓ వెలుగు వెలుగుతోంది. దేశానికి ఈ పథకం ఆదర్శం కాబోతున్నది. పేదలు కూడా గౌరవంగా బతికేలా చేస్తున్న ఈ పథకం అందరి ప్రయోజనాలు నెరవేర్చ గలగాలి. రెండు పడకగదుల ఇళ్లు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. తమకూ అటువంటి ఇళ్లు రాబోతున్నయన్న ఆనందంలో ఉన్నారు. అధికారులు, ఇదే సందర్భంలో గత ఎనిమిదేళ్లలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకునే తరుణం ఇది. అనేక పథకాలు గుదిబండగా ఉన్నాయి. ఆర్థికంగా దెబ్బ తీస్తున్న పథకాలను సమీక్షించు కోవాలి. లేకుంటా ఖజానాపై తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే దండగ మారి పథకాలను సమీక్షించుకోవాలి. కిలో రూపాయి బియ్యం పథకం తక్షణం సవరించాలి. అలాగే రైతుబంధునుంచి అనర్హులను కూడా తొలగిం చాలి. పెన్షన్ స్కీమ్‌ను 60 ఏళ్లనుంచే మొదలు పెట్టేలా కొనసాగించాలి. అందులోనూ అనర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలి. లేకుంటే ఇవన్నీ కూడా ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఇక గురుకులాల ఏర్పాటు కూడా ఓ విప్లవాత్మకమైన మలుపుగా చెప్పుకోవాలి. పేదలకు ఉచిత విద్యను అందించే క్రమంలో ఇదో అపురూపమైన ఘట్టంగా చెప్పుకోవాలి. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే ధైర్యం, స్థయిర్యం ఉన్న సిఎంగా కెసిఆర్ సంస్కరణల్లోనూ ముందుండాలి. ఈ సారి కూడా రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చింది. అందుకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే పంటల కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు నష్టపోతున్నారు. ఇవన్నీ సమీక్షించుకుంటేనే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారు.

# ఆక్రమిత కశ్మీర్ లో ప్రజలు భారత్ లో కలవాలనుకుంటున్నారు

## యూపీ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్



**లక్నో, మే 31 (సమ సమాజం):** భారత్ చిరకాల ప్రత్యర్థి, పొరుగుదేశం పాకిస్తాన్ పై యూపీ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ మరోసారి విమర్శల వర్షం కురిపించారు. పాకిస్తాన్ తీవ్రవాదం, ఆర్థిక పరిస్థితి, పీవోకే ల ప్రజల ఆకాంక్షలపై యోగీ తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లో ప్రజలు భారత్ లో కలవాలనుకుంటున్నట్లు యోగీ వెల్లడించారు. తాజాగా అక్కడ చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలోయోగీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత్ లో తొమ్మిదేళ్ల నరేంద్రమోడీ పాలన గురించి మాట్లాడిన యోగీ ఆదిత్యనాథ్.. ఈ తొమ్మిదేళ్లలో సరిహద్దుల్ని కేంద్రం పటిష్టం చేసిందని వెల్లడించారు. ముఖ్యంగా చైనా, పాకిస్తాన్ నుంచి పొంచి ఉన్న ముప్పు నేపథ్యంలో కేంద్రం చేపట్టిన చర్యల్ని యోగీ ప్రశంసించారు. అలాగే పొరుగున ఉన్న పాకిస్తాన్ నానాటికీ అప్పుల్లో కూరుకుపోతోందన్నారు. అలాగే పీవోకేలో పరిస్థితుల్ని కూడా యోగీ ప్రస్తావించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో నివసిస్తున్న ప్రజలు భారత్‌లో భాగం కావాలనే తమ కోరికను వ్యక్తం చేస్తున్నారని యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. పీఓకే వాసులు భారత్‌లో చేరేందుకు తమ మద్దతును ప్రకటించడం ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. భారతదేశంతో కలిసిపోవాలనుకునే పీఓకే నివాసులలో పెరుగుతున్న సెంటిమెంట్‌ను గుర్తుచేస్తూ యోగీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాజకీయంగా పాకిస్తాన్ ప్రభుత్వం, ఆర్మీతో విభేదిస్తున్న పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు.. భారత్ లో కలిసేందుకు మొగ్గు చూపుతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ దిశలో కొంతకాలంగా నిరసనలు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే యోగీ ఆదిత్యనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆదిత్యనాథ్ వ్యాఖ్యలు తమ రాజకీయ స్థితిని మార్చాలని, భారతదేశంలో భాగం కావడానికి మొగ్గు చూపుతున్న పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రజల ఆకాంక్షకు మద్దతుగా నిలుస్తున్నాయి.

# కరీంనగర్‌లో వేడి అందుకుంటున్న రాజకీయాలు

## బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల రాజకీయ హావిడి ■ఎవరికి వారు పోటీ చేసే స్థానాలపై గురి

**కరీంనగర్, మే 31 (సమ సమాజం):** రాష్ట్ర, కేంద్ర రాజకీయాలు వేగంగా మారుతుండడంతో జిల్లాలో కూడా రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల గగడువు, పార్లమెంట్ ఎన్నికలకు మరో ఏడాది గడువున్నది. దీంతో జాతీయ, రాష్ట్ర స్థాయి నేతల్లో రాజకీయహడావిడి కనిపిస్తోంది. అటు అసెంబ్లీకి ఇటు పార్లమెంట్‌కు పోటీ చేయాలనుకుంటున్నవారు తమ క్రియాశీల రాజకీయాలకు అప్పుడే శ్రీకారం చుడుతున్నారు. అధికార, విపక్షాలు వివిధ సంస్థలతో రెండు, మూడేసి సర్వేలు చేయించుకుంటున్నాయి. అధికార పార్టీ వాటికి అదనంగా రాష్ట్ర పోలీస్ యంత్రాంగంతో కూడా పరిశీలన జరిపించుకుంటున్నదని తెలుస్తున్నది. అసెంబ్లీ ఎన్నికలకంటే జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలపై నేతలు దృష్టి పెడుతుండడం ఆసక్తికరంగా మారింది. కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన రాష్ట్ర రాజకీయాలపై ఆసక్తి చూపిస్తూ తన నేతృత్వంలోనే అసెంబ్లీ ఎన్నికలకు పోనున్న తరుణంలో శాసనసభకే పోటీ చేయాలని భావిస్తున్నారని తెలిసింది. అందుకు కరీంనగర్, వేములవాడ, హుస్నాబాద్, ఎల్‌బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల దృష్టి పెట్టారని ప్రచారం జరుగుతున్నది. ఆయన పార్లమెంట్‌కే పోటీ చేస్తారని కూడా అంతే బలంగా ప్రచారంలో ఉన్నది. అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి టికెట్ అడగడానికి పెద్దగా ఎవరు పోటీ పడకున్నా పార్లమెంట్ స్థానంలో మాత్రం ఆయనకు సొంత పార్టీలో గట్టి పోటీనే ఉండే అవకాశం ఉన్నది. పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత హిమాచల్‌ప్రదేశ్ ఇన్‌చార్జి పి. మురళీధర్‌రావు ఇక్కడ నుంచి టికెట్ ఆశిస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. ఆయన గత ఎన్నికల్లోనే పోటీ చేస్తారని భావించినా అది కార్యరూపం దాల్చలేదు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయన ఇక్కడ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఆయన ఈ మధ్య తరచుగా జిల్లాలో పర్యటిస్తూ వివిధ వర్గాల వారితో భేటీ అవుతుండడం కూడా రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. ఆయన కరీంనగర్‌లో మకాం పెట్టి క్రియాశీల రాజకీయా లకు శ్రీకారం చుడతారని ప్రచారం జరుగుతున్నది. బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్సాని సుగుణాకర్‌రావు కూడా కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా, రాష్ట్రంలో వివిధ హోదాల్లో పార్టీకి సేవలందించిన ఆయన కూడా నియోజకవర్గంలో, జిల్లాలో విస్తృత సంబంధాలు కలిగి ఉన్నారు. తను కూడా ఈసారి ఎట్టి పరిస్థితు ల్లోనూ టికెట్ తెచ్చుకొని పోటీలో ఉండాలని భావిస్తూ వివిధ రాజకీయ కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతూ అటు పార్టీని, ఇటు తన వ్యక్తిగత సంబంధాలను కొనసాగిస్తున్నారు. ప్రయత్నాలు ముమ్మరం చేశారు. బీజేపీ నుంచి ముగ్గురు పార్లమెంట్ టికెట్ రేసులో ఉండగా అధికార పార్టీ టీఆర్ఎస్ పార్టీలో కూడా ఆ దిశగా చర్చ జరుగుతున్నది. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన బి వినోద్‌కుమార్ ప్రస్తుతం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా ఉన్నారు. ఆయన పార్టీ జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక నిర్వహిస్తున్నారు. కేసీఆర్‌కు రాజకీయ అండగా ఉంటూ వస్తున్న ఆయన పార్లమెంట్‌కు పోటీ చేసే అవకాశం ఉంది. రానున్న పార్లమెంట్ ఎన్నికల తెరపైకి ఆయన పేరు ప్రబలంగా వస్తున్నది. ఇటీవల పలు సందర్భాల్లో కెటిఆర్ ఇదే విషయాన్ని బలంగా ప్రకటించారు. ఆయన కరీంనగర్ నుంచి పోటీ చేయడం ఖాయమని చెబుతున్నారు. ఇంతకాలం ఇటీవల పార్టీలో చేరిన కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, చల్మెడ మెడికల్ కళాశాల యజమాని చల్మెడ లక్ష్మీ నరసింహా రావు పార్లమెంట్‌కు టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలుస్తారని అనుకున్నారు. ఒకవేళ ఆయనను అసెంబ్లీ బరిలో నిలిపితే ప్రస్తుత మంత్రి గంగుల కమలాకర్‌ను పార్లమెంట్‌కు పోటీ చేయించవచ్చని ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు వినోద్‌కుమార్ పోటీ చేయడం ఖాయమని అందరు భావిస్తున్నారు. కమలాకర్ కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచే పోటీ చేస్తారని, లక్ష్మీనరసింహారావుకు ఎమ్మెల్సీ అవకాశం ఇస్తారని ప్రచారం జరుగుతున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ అసెంబ్లీ పోటీ చేసినా, పార్లమెంట్‌కు పోటీ చేసినా ఆయనకు గట్టి పోటీ ఇచ్చే అభ్యర్థినే రంగంలో ఉంచాలని టీఆర్ఎస్ అధినాయకత్వం భావిస్తున్నది. అందుకు దీటైన అభ్యర్థులే పోటీలో ఉంటారని పార్టీవర్గాలు అంటున్నాయి. కాంగ్రెస్ నుంచి ఇప్పటివరకైతే మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పేరు మాత్రమే తెరపైకి వచ్చింది. ఆయన ఇప్పటికే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలు పర్యటిస్తూ కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు.క్షేత్రస్థాయిలోకి అన్ని పార్టీలుబండి సంజయ్‌కుమార్ ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, జిల్లా కార్యవర్గాలతో సమావేశాలు నిర్వహించారు. నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లేందుకు స్థానిక నాయకత్వాలకు ఆదేశాలిచ్చి ఆ దిశగా కదిలిస్తున్నారు. టీఆర్ఎస్ పార్టీ అధికారిక కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లోనే ఉంటున్నది. అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ, టీఆర్ఎస్ గ్రామాల్లోకి వెళ్లి రాజకీయ ప్రచారాలు నిర్వహిస్తుండడంతో ఎన్నికల వాతావరణం వేడి అందుకుంటోంది.

# దశాబ్ది వేళ సుందరీకరణ పనులు

**నల్లగొండ, మే 31 (సమ సమాజం):** తెలంగాణ సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకుని జూన్2 నుంచి ప్రారంభంకానున్న దశాబ్ది ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో విజయవంతానికి చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతతోపాటు రహదారులవెంట మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బంది ఆదేశాలిచ్చారు. నల్లగొండలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ ఇప్పటికే ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న రోడ్ల విస్తరణ, జంక్షన్ల సుందరీకరణ, అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. దశాబద్ది ఉత్సవాల వేళ మొత్తం మొక్కలను నాటడం, లైటింగ్, సుందరీకరణ పనులు పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. సుందరీకరణ గురించి మునిసిపల్ కమిషనర్, ఏజెన్సీ వారితో కలెక్టర్ చర్చించి వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు. సబ్‌స్టేషన్ ఎదుట డ్రైనేజీ పనులను వేగంగా చేపట్టాలన్నారు.

# తరుగు పేరుతో రైతుల పై దోపిడీ



(మొదటి పేజీ తరువాయి) తూకం పేరుతో ఒక్కో రైతు క్వింటాళ్‌కు కనీసం ఐదు కిలోలు తరుగు విధిస్తున్నారని దీనిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఈ యేడు ప్రకృతి వైపరిత్యాలతో మామిడి కేవలం 30 శాతం మాత్రమే దిగుబడి వచ్చిందన్నారు. పంటల బీమా పథకం అమల్లో ఉంటే రైతులకు కనీసం బ్యాంకుల ద్వారానైనా నష్టపరిహారం వచ్చేందన్నారు. నష్టపోయిన మామిడి రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగిత్యాల జిల్లాకు కాళేశ్వరం ప్రాజెక్టు నీరు ఒక్క చుక్కా కూడా ఇంతవరకు అందలేదని కేసీఆర్ పొలాలకు మాత్రం నీళ్లు చేరాయన్నారు.

# పుష్ప-2 ఆర్టిస్టుల బస్సుకు ప్రమాదం

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఘటనలో పలువురికి గాయాలు



**నల్లగొండ, మే 31 (సమ సమాజం):** పుష్ప-2 మూవీ ఆర్టిస్టులు ప్రయాణిస్తున్న ప్రైవేటు బస్సు ప్రమాదానికి గురైంది. నల్లగొండ నార్కట్‌పల్లి వద్ద హైదరాబాద్- విజయవాడ హైవేపై ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో పలువురు ఆర్టిస్టులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ ముగించుకుని పుష్ప-2 మూవీ ఆర్టిస్టులు మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు ఓ ప్రైవేటు బస్సులో బయల్దేరారు. బుధవారం తెల్లవారుజామున నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి శివారులోకి రాగానే.. అదుపు తప్పిన ప్రైవేటు బస్సు ఆగివున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రైవేటు బస్సులో ఉన్న పలువురు ఆర్టిస్టులు స్వల్పంగా గాయపడ్డారు. సుకుమార్-అల్లు అర్జున్ కాంబినేషన్‌లో రెండేండ్ల క్రితం వచ్చిన పుష్ప సినిమా సంచలనం సృష్టించింది. ఈ సినిమాతో అల్లు అర్జున్ పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు పొందాడు. రష్మిక మంధన్నా కూడా నేషనల్ క్రష్‌గా మారింది.

# 20కోట్లతో టీటీడీ ఆలయ నిర్మాణం: వైవి

**కరీంనగర్, మే 31 (సమ సమాజం):** జిల్లా కేంద్రంలో ఇరవై కోట్లతో టీటీడీ ఆలయానికి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. టీటీడీ ఆధ్వర్యంలో అలయం నిర్మాణం జరుగుతుందని సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమలలో ఉన్నట్లే కరీంనగర్‌లోనూ ఆలయం ఉంటుందన్నారు. ఇక్కడ నాలుగు మాడ వీధులు ఉంటాయన్నారు. తిరుమలలో మాదిరిగా స్వామివారి కైంకర్యాలు ఉంటాయన్నారు. సీఎం కేసీఆర్ కోరిక మేరకు కరీంనగర్‌లో ఆలయ నిర్మాణం జరుగుతుందన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో వెంకన్న ఆలయం కట్టడం తమ అదృష్టమని పేర్కొన్నారు. ఆలయాలకు.. రాజకీయాలకు సంబంధం లేదని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి బండి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీజేపీ బలపడుతోంది

## లక్షలాది మంది పార్టీలో చేరుతున్నారు
## పార్టీనుండి వెళ్లిపోతారని తప్పుడు ప్రచారం
## ఇది బీఆర్ఎస్, కాంగ్రెస్ ల కుట్ర మాత్రమే
## కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్, మే 31 (సమ సమాజం):** తెలంగాణలో బీజేపీ బలపడుతోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. లక్షలాది మంది యువత బీజేపీలో చేరుతోందని చెప్పారు. బీజేపీలో చేరిన వారు మళ్లీ వెళ్లిపోతారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇది బీఆర్ఎస్, కాంగ్రెస్ ల కుట్ర అన్నారు. బీజేపీలో చేరిన వాళ్లు ఎవరూ బయటకి వెళ్లరని కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు. అంతేకాదు కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ డీలా పడింది అనడంలో వాస్తవం లేదన్నారు. బీజేపీ నిరాశ నిస్పృహలో లేదని స్పష్టం చేశారు. "పార్లమెంట్ స్థానాల పెంపు ఎప్పుడు జరుగుతుందో చెప్పలేము. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పార్లమెంట్ కట్టాం. లోక్ సభ స్థానాల పెంపు రాజ్యాంగపరమైన ప్రక్రియ. చట్టం ప్రకారం, రాజ్యాంగం ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. ప్రధాని మోదీ చేసేదేమీ లేదు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం ప్రాధాన్యత ఇస్తోంది. కేంద్ర ప్రభుత్వం జాతీయ భావజాలం గల ప్రభుత్వం. సౌత్ -నార్త్ ముడి పెట్టొద్దు. దక్షిణాది రాష్ట్రాల నుంచి కూడా ప్రధానులు, రాష్ట్రపతులు అయ్యారు. బీజేపీలో చేరిన వారు ఎవరూ బయటికి వెళ్ళరు. బీజేపీలో చేరిన వాళ్లు మళ్లీ వెళ్లిపోతారని తప్పుడు ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి కుట్రలు చేస్తున్నాయి. తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతోంది. రాష్ట్రంలో లక్షలాది మంది యువత బీజేపీలో చేరుతోంది. నాయకులు చేరితేనే ప్రభుత్వాలు ఏర్పడవు. ప్రజలు మార్పు కోరుకుంటే ప్రభుత్వాలు ఏర్పడతాయి. ప్రస్తుతం ఇతర పార్టీల నుంచి చేరిన వారు పార్టీలోనే ఉంటారు. కొందరు చేరనంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం కలగదు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ డీలా పడలేదు. బీజేపీ నిరాశ నిస్పృహకి లోనయ్యే పార్టీ కాదు. ఈటల రాజేందర్ పార్టీ వీడటం లేదు. ఆ వార్తలను ఖండిస్తున్నా" అని కిషన్ రెడ్డి అన్నారు. ఇక, సామరస్య పూర్వకంగా సమస్యలు పరిష్కరించుకోవాలని ఏపీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు కిషన్ రెడ్డి. పట్టింపులకు పోవద్దని చెప్పారు. ఏపీ, తెలంగాణ విభజన సమస్యల పరిష్కారానికి కేంద్రం అనేకసార్లు సమావేశాలు ఏర్పాటు చేసిందని, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలతో మాట్లాడుతూనే ఉందని ఆయన గుర్తు చేశారు. కొన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయని చెప్పారు. ఢిల్లీలో ఉన్న భవన్ విభజనపై చర్చలు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి వెల్లడించారు. విభజన అంశాల పరిష్కారం కోసం కేంద్రం ప్రయత్నం చేస్తోందన్నారు. సమస్యల పరిష్కారానికి రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జరగాలని, పట్టింపులకు పోరాదని కిషన్ రెడ్డి అన్నారు. "దేశవ్యాప్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. గతేడాది ఢిల్లీలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాం. ఈసారి తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు అధికారికంగా గోల్కొండ కోటలో నిర్వహిస్తాం. ఒక్క తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని రాజ్ భవన్ లలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తాం" అని కిషన్ రెడ్డి చెప్పారు.

# నేడు సీఎం జగన్ పత్తికొండ పర్యటన



**కర్నూలు,మే 31 (సమ సమాజం):** సీఎం జగన్ కర్నూలు జిల్లా, పత్తికొండ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది. ఈ నెల 30న ముఖ్యమంత్రి పత్తికొండలో రైతు భరోసా ప్రారంభ కార్యక్రమానికి రావాల్సి ఉంది.అయితే ఆ కార్యక్రమానికి సడన్ బ్రేక్ పడింది. జూన్ 1వ తేదీ (బుధవారం)కి వాయిదా పడినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ ప్రకటన కర్నూలు రాజకీయ వర్గల్లో తీవ్ర చర్చకు దారితీసింది. సీఎం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అక్కడ బీజేపీ పెద్దలను ఆయన కలుస్తున్నారు. ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఆలస్యం కావడంతో జగన్ ఢిల్లీ పర్యటన పూర్తి కాలేదని, దీంతో ఆయన అనుకున్న సమయానికి రాష్ట్రానికి తిరిగి రాలేకపోయారని చెబుతున్నారు. ఇదే పత్తికొండ పర్యటన వాయిదా పడటానికి ప్రదాన కారణమని జిల్లా రాజకీయ వర్గాల్లో హాట్ హాట్‌గా చర్చ జరిగింది.

# జూన్ 2 నుంచి ఏపీ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు



**అమరావతి, మే 31 (సమ సమాజం):** ఆంధ్రప్రదేశ్ పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 2 నుంచి 10వ తేదీ వరకు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,12,221 మంది విద్యార్థులు సప్లి పరీక్షల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. పరీక్షల నిర్వహణకు 915 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయా తేదీల్లోఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్‌సీ పరీక్షల విభాగం సంచాలకులు దేవానందరెడ్డి మంగళవారం తెలిపారు. విద్యార్థులను ఉదయం 8.45 నుంచి 9.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని, ఆలస్యంగా వచ్చిన వారిని పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణకు 915 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, మరో 915 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, 11 వేల మంది ఇన్విజిలేటర్లు, 86 ఆకస్మిక తనిఖీ బృందాల (ఫ్లైయింగ్ స్క్వాడ్)ను నియమించినట్లు పేర్కొన్నారు. సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్స్, కెమెరాలు, ఇయర్ ఫోన్లు, స్పీకర్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించమన్నారు. పరీక్షల అనంతరం జూన్ 13, 14 తేదీల్లో రాష్ట్రంలోని 23 కేంద్రాల్లో మూల్యాంకనం జరుగుతుందని ఆయన తెలిపారు. పరీక్షలకు సంబంధించి సందేహాలకు 0866-2974540 ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించవచ్చన్నారు. ఇది జూన్ 10వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల 2023 షెడ్యూల్ ఇదే..జూన్ 2 ఫస్ట్ ల్యాంగ్వేజ్, కాంపొజిట్ కోర్సు పేపర్ 1,జూన్ 3 సెకండ్ ల్యాంగ్వేజ్, జూన్ 5 ఇంగ్లిష్, జూన్ 6 మ్యాథమెటిక్స్, జూన్ 7 సైన్స్, జూన్ 8 సాంఘిక శాస్త్రం, జూన్ 9 కాంపొజిట్ కోర్సు పేపర్ 2, సంస్కృతం, అరబిక్, పార్శి పేపర్ 1, జూన్ 10 సంస్కృతం, అరబిక్, పార్శి పేపర్ 2

# బిజెపి ఓటమికి మూడు పార్టీల కుట్రలు



(మొదటి పేజి తరువాయి) ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీని ఓడించేందుకు మూడు పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎంఐఎం ఒక్కటవుతున్నాయని ఆరోపించారు. పాతబస్తీని ఎంఐఎం పార్టీ ఎందుకు అభివృద్ధి చేయలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. అన్ని పార్టీలతో ఎంఐఎం కలిసి పనిచేసినా.. ఓల్డ్ సిటీని ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. ఇప్పటికీ అక్కడ ఒక్క కంపెనీ కూడా ఎందుకు రాలేదన్నారు. కుటుంబ సభ్యుల ఆస్తులను పెంచుకోవడం, కాపాడుకోవడమే ఎంపీ అసదుద్దీన్ లక్ష్యమని ఆరోపించారు. దమ్ముంటే అన్ని చోట్ల ఎంఐఎం పోటీ చేయాలని సవాల్ విసిరారు. దారుస్సలాంలో కూర్చుని మాట్లాడటం కాదని, దమ్ముంటే ఎన్నికల్లో పోటీ చేసి సత్తా నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. తన తమ్ముడు అక్బరుద్దీన్ గతంలో హిందువులపై చేసిన వాఖ్యలపై ఎంపీ అసదుద్దీన్ స్పందించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎంత శక్తివంతంగా ఉందో అసదుద్దీన్ వ్యాఖ్యలతోనే స్పష్టమైందన్నారు. కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణ శంకుస్థాపనకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ హాజరయ్యారు. కరీంనగర్ లో టీటీడీ ఆలయం నిర్మించడం సంతోషకరమన్నారు. హిందూ ధర్మరక్షణకు టీటీడీ ఎన్నో మంచి కార్యాలు చేస్తోందన్నారు. కరీంనగర్ లో ఆలయం నిర్మించడం వల్ల తిరుపతికి వెళ్లలేని పేద భక్తులు ఇక్కడే స్వామివారిని దర్శించుకోవచ్చన్నారు. భవిష్యత్తులో తన యాత్ర గురించి పార్టీలో అందరూ కలిసి కూర్చుని నిర్ణయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూముస్లిం సమాజం ఎంఐఎంను చీదరించుకుంటోంది. నీ తమ్ముని మాటలపై స్పందించు అసద్. నీ ఆస్పత్రిలో పని చేసే వ్యక్తి ఉగ్రవాద సంస్థకు నాయకుడు. నీకు దమ్ముంటే.. మొగాళ్లు అయితే.. పోటీ చెయ్.. మేం సింగిల్‌గా వస్తాం. అమిత్ షా ఇల్లు పేల్చాలని ఎంఐఎం నేతలు చెప్తారేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. పార్టీలో చర్చించి పాదయాత్రపై నిర్ణయం తీసుకుంటామన్నారు. బస్సు యాత్రనా.. పాదయాత్రనా చర్చిస్తామని బండి సంజయ్ వెల్లడించారు.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు మీరా కుమార్ రాక



**హైదరాబాద్, మే 31 (సమ సమాజం):** తెలంగాణ ఆవిర్భావ వేడుకలను కాంగ్రెస్? పార్టీ ఘనంగా నిర్వహించనుంది. రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్సేనంటూ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యక్రమాలను రూపొందిస్తున్నది. అన్ని గ్రామాల్లోనూ సోనియా గాంధీ ఫొటోకు పాలాభిషేకం చేయడంతో పాటు కాంగ్రెస్? కార్యకర్తలు తమ ఇంటిపై పార్టీ జెండా ఎగురవేయాలని పార్టీ సూచించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే లోక్?సభ మాజీ స్పీకర్? మీరా కుమార్?ను ఆవిర్భావ వేడుకలకు పీసీసీ ఆహ్వానించింది. జూన్? 2న గాంధీ భవన్?లో నిర్వహించనున్న వేడుకల్లో ఆమె పాల్గొంటారని పీసీసీ వర్కింగ్? ప్రెసిడెంట్? మంగళవారం ప్రకటించారు. పీసీసీ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా సన్మానం నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటులో అప్పటి స్పీకర్? మీరా కుమార్? కీలక భూమిక పోషించారని, అందుకే వేడుకలకు ఆమెను ఆహ్వానించామని చెప్పారు. కాగా, జూన్? 2న ఉదయం 10.30 గంటలకు గాంధీ భవన్?లో జెండాను ఆవిష్కరించనున్నారు. 11 గంటలకు నిజాం?కాలేజీ దగ్గర ఉన్న బాబూ జగ్జీవన్? రామ్? విగ్రహం నుంచి గాంధీ భవన్? వరకు భారీ ర్యాలీ తీయనున్నారు. ర్యాలీని మీరా కుమార్? జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఆవిర్భావ వేడుకల నిర్వహణకు పీసీసీ చీఫ్? రేవంత్? 29 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్?గా చిన్నారెడ్డిని నియమించారు. మాజీ ఎమ్మెల్సీ బి.కమలాకర్? రావు, పీసీసీ ఇంటెలెక్చువల్? సెల్ చైర్మన్ ఎ.శ్యామ్?మోహన్ ను కో చైర్మన్లుగా, పీసీసీ సీనియర్? వైస్? ప్రెసిడెంట్? జి.నిరంజన్, చెరుకు సుధాకర్?ను కన్వీనర్లుగా నియమించారు. రంగారెడ్డి, మేడ్చల్? మల్కాజిగిరి, హైదరాబాద్, ఖైరతాబాద్, సికింద్రాబాద్? డీసీసీ ప్రెసిడెంట్లు చల్లా నర్సింహా రెడ్డి, నందికంటి శ్రీధర్, సమీర్? వలీలుల్లా, రోహిన్? రెడ్డి, అనిల్? కుమార్? యాదవ్?ను కోఆర్డినేటర్లుగా నియమించారు. బెల్లయ్య నాయక్, అద్దంకి దయాకర్, మానవతా రాయ్? తదితరులను సభ్యులుగా కమిటీలో చోటు కల్పించారు.

# ఏటా 31న నో స్మోకింగ్ డే

## స్మోకింగ్‌తో పెరుగుతన్న క్యాన్సర్ కేసులు




**గుంటూరు, మే 31 (సమ సమాజం):** ఫ్యాషన్ ముసుగులో భావిభారతం పొగచూరుతోంది. ప్రపంచ వ్యాప్తంగా జనాన్ని నిర్వీర్యం చేసే అంశాల్లో పొగాకు వాడకం ఒకటి. ఈ మహమ్మారి ఏటా కొన్ని లక్షల మంది జీవితాలని కబళిస్తుంది. అయినా మన దేశంలో పొగాకును పూర్తిగా నిషేధించే పరిస్థితులు లేవని పొగాకు వాడకం మీద ప్రజల్లో చైతన్యం తీసుకురావడం తప్ప మరే మార్గం లేదంటారు విశ్లేషకులు. అభివృద్ధి చెందిన దేశాలలో పొగత్రాగేవారి సంఖ్య స్థిరంగా ఉండగా అభివృద్ధి చెందుతున్న మనదేశంలో వీరి శాతం రోజురోజుకీ గణనీయంగా పెరుగుతోంది. అమెరికాలోని వ్యాధి నిరోధక ,నియంత్రణ కేంద్రం పొగాకు వినియోగాన్ని నిరోధించగలిగే వ్యాధి కారకాలలో ప్రధానమైనదిగా, ప్రపంచవ్యాప్తంగా సంభవించే అకాల మరణాలకు ముఖ్యమైన కారణంగా పేర్కొంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987 మే 15న ఒక తీర్మానాన్ని ఆమోదించింది, ఏప్రిల్ 7, 1988న మొదటి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా ఉండాలని పిలుపునిచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 40వ వార్షికోత్సవం కావడంతో ఈ తేదీని ఎంచుకున్నారు. ఆ తర్వాత 1989 మే 17న ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 31ను వార్షికంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా పిలవాలని పిలుపునిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.1989 నుండి మే 31న ప్రతి సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారు.పొగాకు కొన్ని వందల రకాల హానికర రసాయనాలతో కూడుకున్నదే కాక నికోటిన్, బూడిద, అధికంగా అనర్థాలకు గురి చేసే కార్బన్ మోనాక్సైడ్ దీనిలో ఎక్కువగా ఉంటాయి. పొగాకు ఊపిరితిత్తులను విపరీతంగా ప్రభావితంచేస్తాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మాత్రమేకాకుండా, శరీరంలోని అన్ని అవయవాలను క్రమంగా నాశనం చేస్తుంది. పొగాకు వినియోగం వలన కలిగే నష్టాలలో ముఖ్యమైనవి ఊపిరితిత్తుల కాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు. అంతేకాకుండా ధూమపానం వల్ల నంపుసకత్వం వస్తుందని తాజా పరిశోధనలు వెల్లడించాయి. సహజంగా పురుషులలో ధూమపానం ఎక్కువగా ఉన్నా యుక్త వయస్కులలో ఈ లింగభేదం ఎక్కువగా లేకపోవడం గమనార్హం.ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచ మంతటా 'నో స్మోకింగ్ డే' నిర్వహించడం ఆనవాయితీగా మారింది. పొగాకు రాహిత సమాజంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 18 సంవత్సరాల వయస్సులోపువారికి పొగాకు ఉత్పత్తులు అమ్మడం ప్రభుత్వం నిషేధించింది. సిగరెట్ అండ్ అదర్ టబాకో ప్రోడక్ట్స్ యాక్ట్ లోని సెక్షన్ 4 బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయకూడదని స్పష్టం చేస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడం తద్వారా పొగతాగే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించాల్సి ఉంది.

# దమ్ముంటే చైనా మీద సర్జికల్ స్ట్రైక్స్ చేయాలి



(మొదటి పేజి తరువాయి) వాదనపై ఒవైసీ మండిపడ్డారు. "స్టీరింగ్ నా చేతిలో ఉందా? దేవాలయాలకు కోట్లాది రూపాయలు మంజూరయ్యాయని, స్టీరింగ్ నా చేతిలో ఉందని ఆయన (అమిత్ షా) అంటున్నారు. స్టీరింగ్ నా చేతిలో ఉంటే మీకేం బాధ?" అని అన్నారు. ఏప్రిల్ 23న చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన 'సంకల్ప్ సభ'లో అమిత్ షా మాట్లాడుతూ ఒవైసీ, కేసీఆర్ మధ్య రహస్య ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వ స్టీరింగ్ మజ్లిస్ (ఒవైసీ) వద్ద ఉందని, ఇలాంటి ప్రభుత్వం తెలంగాణను నడపలేదని విమర్శించారు. తాము మజ్లిస్‌కు భయపడమని అన్న ఆయన.. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం పని చేయాలని, ఒవైసీ కోసం కాదని అన్నారు.

# ప్రగతిపథంలో తెలంగాణ

(మొదటి పేజి తరువాయి) చేశారు. సమైక్య రాష్ట్రంలో కష్టపడింది మేం. ఇబ్బందులు పడ్డది మేం. నష్టపోయింది మేం. వలసలు పోయింది.. ఆత్మహత్యలు చేసుకున్నది మా రైతులు. నీళ్లు మాకు రాలే. మా గొంతులు ఎండినయి, మా పొలాలు బీళ్లు వారినయి..వీటన్నింటిని అధిగమించి ఇప్పుడు ముందుకు సాగుతున్నాం.. అన్నారు. ఇదంతా నాయకుడు కెసిఆర్ శ్రమఫలితం అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయం లో కూడా కేంద్రం వద్ద ప్రణాళిక లేదన్నారు. తొమ్మిదేళ్ల తెలంగాణలో అద్భుత ప్రగతి కళ్లకు కడుతోందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాన్ని ఆయన తూర్పారా బట్టారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ అనే రెండు పథకాలు మంచిగ ఉన్నాయని నీతిఆయోగ్ వాళ్లు రెండింటికి కలిపి రూ.24 వేల కోట్లు ఇవ్వండని కేంద్ర ప్రభుత్వానికి రికమండ్ చేస్తే రూ.24 పైసులు కూడా ఇవ్వలేదన్నారు. రాజ్యాంగ బద్ధంగా కేంద్ర పన్నుల వాటాల్లో రావాల్సిన డెవల్యూషన్ ఫండ్స్ వాటా తప్ప అదనంగా ఒక్క రూపాయి రాలేదని చెప్పారు. కేంద్రంలో మనకు అనుకూలమైన ప్రభుత్వం లేదు. అయినప్పటికీ అభివృద్ధి సాధించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే చెల్లిందని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణ సమకూర్చుకునే ఆదాయం.. పెట్టే ఖర్చు రూ.10 లక్షల కోట్లపైనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలవల్లే పోడు భూముల సమస్య పరిష్కారం కాకుండా పోయిందన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి కోయలు వలసరావడం కూడా పోడు భూముల విషయంలో సమస్యగా మారిందని.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆ సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని చెప్పారు. రైతులకు పంట పెట్టుబడి ఇచ్చే ఈ రైతు బంధు పథకం ఇక నిరంతరాయంగా కొనసాగు తుందని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయాన్ని పండగగా మార్చేందుకు సిఎం కేసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు రైతు పంట పెట్టుబడి కోసం ఎవరివైపు చూడకుండా ఉండేందుకు ఎకరానికి 5000 చొప్పున ఏటా 10000 రూపాయల ఆర్థిక సాయం చేస్తున్నారని చెప్పారు. దేశంలో ఇంత వరకు రైతుకు పంట పెట్టుబడి ఇచ్చిన ప్రభుత్వంగానీ, నాయకులు గానీ లేరన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పంట పెట్టుబడి పథకంవైపు దేశం మొత్తం చూస్తోందన్నారు. వ్యవసాయానికి కనీసం రెండు గంటలు కూడా కరెంటు రాని పరిస్థితిని మార్చి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారని, ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నారని, కోటి ఎకరాలను మాగాణాగా మార్చేందుకు సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నారని అన్నారు. రైతులకే కాకుండా పేదింట్లో ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు భారం కావద్దని ఇప్పుడు లక్షా 116 రూపాయలను ఇస్తున్నారన్నారు. పేదింట్లో ఆడపిల్ల గర్భం దాల్చితే ప్రసవం అయ్యే వరకు పని చేయాల్సి వస్తుందని గుర్తించిన సిఎం కేసిఆర్ ఇక అలాంటి పరిస్థితి ఉండొద్దని ప్రసవానికి మూడు నెలల ముందు, ప్రసవం తర్వాత మూడు నెలల వరకు నెలకు 2000 రూపాయల చొప్పున ఆరు నెలల పాటు 12వేల రూపాయలు, ఆడపిల్ల పుడితే అదనంగా 1000 రూపాయలు కలిపి 13వేల రూపాయలు అందిస్తున్నారని చెప్పారు. అంతే కాకుండా తల్లిబిడ్డలను అమ్మఒడి వాహనంలో ఇంటి దగ్గర దించుతున్న ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు. ఇంతటి మంచి పథకాలు అమలు చేస్తున్న సిఎం కేసిఆర్ ను నిండు మనసుతో దీవించాలని వేణుగోపాలాచారి కోరారు.

# నిధులు విడుదలయినా తీరని వ్యథ

## బిల్లులకు సరపడా నిధులు రాని వైనం

## సర్పంచుల సమస్యలపై తొలగని ఆందోళన


**హైదరాబాద్, మే 31 (సమ సమాజం):** స్థానిక సంస్థల ఆర్థిక పరిపుష్టి కోసం కేంద్ర ప్రభుత్వం నెలనెలా నిధులు విడుదల చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటిని నేరుగా ఇవ్వడం లేదు. దీంతో సర్పంచులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఫలితంగా అప్పులు తెచ్చిన సర్పంచులు ఇప్పుడు డబ్బుల కోసం ట్రెజరీల చుట్టూ తిరుగుతున్నారు. ఇటీవల ప్రభుత్వం 900 కోట్లకు పైగానే విడుదల చేసింది. అయితే అవి ఏ మూలకు సరిపోవన్న భావన ఉంది. దీంతో బిల్లుల కోసం సర్పంచ్‌లు ప్రతి రోజు ట్రేజరీల చుట్టూ ప్రదక్షణలు చేస్తుండటం జిల్లాలో సర్వసాధారణంగా మారింది. పంచాయతీలపై అదనపు భారాన్ని మోపటంపై 90శాతం సర్పంచ్‌లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల్లో దాదాపుగా సర్పంచ్‌లంతా అధికార పార్టీకి చెందినవారే ఉన్నారు. ప్రస్తుతం వీరంతా కూడా ప్రభుత్వం నుంచి బిల్లుల చెల్లింపు కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లులను చెల్లించే పరిస్థితి లేదని చెప్పి నిలిపి వేయటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నా యంటున్నారు. పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు రాక సర్పంచ్‌లు తలలు పట్టుకుంటున్నారు. కొన్ని నెలలుగా ప్రభుత్వం నుంచి ట్రెజరీకి నిధులు జమ కాకపోవడంతో లక్షల కొద్దీ ఖర్చు చేసిన సర్పంచ్‌లు బిల్లులు రాబట్టుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించి చెల్లించాల్సిన బిల్లులు రాకపోవటంతో పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు స్తంభించి పోయాయి. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నిండుకుందన్న వార్తల నేపథ్యంలో ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులకు జీతాలు నిలిచి పోయాయి. ఈ పరిస్థితుల్లో అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపులు ప్రక్రియ ఇప్పట్లో పూర్తి అయ్యే అవకాశాలు కన్పించటం లేదు. ఒక పంచాయతీలదే కాకుండా ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, నీటి పారుదల శాఖ, రూర్బన్ వంటి వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు కూడా కోట్ల రూపాయిలు మేర పెండింగ్‌లో ఉన్నాయి. వచ్చేట్టు చూడాలని వీరు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరి హృదయాన్ని తడిమే జాయిన్ ఇండియా యాత్ర



(మొదటి పేజి తరువాయి) రాహుల్ గాంధీ. ప్రస్తుతం దేశం విద్వేషాల మార్కెట్‌లో ఉందని.. తాను భారత్ జోడో యాత్ర చేసి ప్రేమ దుకాణాన్ని తెరచినట్లు చెప్పారు. తాను చేసిన ప్రయాణంలో ప్రజలు నన్ను అలసిపోవద్దని చెప్పేవారని.. దేశం మొత్తం నాతో ఉందంటూ రాహుల్ వ్యాఖ్యానించారు. బీజేపీ-ఆరెస్సెస్ లు కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని రాహుల్ అన్నారు. అదే సమయంలో కొత్త పార్లమెంట్ హౌస్ అంశం నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యల నుంచి దృష్టి మరల్చడం కోసమే అంటూ చెప్పారు. దేశంలో ముస్లింలు తమపై ఎక్కువగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వాపోయారు. రాహుల్ గాంధీ తన 10 రోజుల పర్యటన కోసం మంగళవారం రాత్రి అమెరికా చేరుకున్నారు. మరో 10 రోజుల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కాగా ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ కోసం రాహుల్ గాంధీ విమానాశ్రయంలో రెండు గంటలపాటు వేచి ఉండాల్సి వచ్చిందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇమ్మిగ్రేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ క్యూలో నిల్చోని ఉండగా.. పలువురు ప్రయాణికులు అతనితో సెల్ఫీలు తీసుకున్నారు. క్యూలో ఎందుకు నిలుచున్నారని.. అక్కడి ప్రయాణికులు ప్రశ్నించారు. దీనికి రాహుల్ గాంధీ స్పందిస్తూ.. "నేను సామాన్యుడిని.. ఇది నాకు ఇష్టం.. ఇక ఎంపీని కాదు" అని సమాధానం ఇచ్చారు. ప్రతిష్టాత్మక స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో రాహుల్ గాంధీ ముచ్చటించనున్నారు. ఆ తరువాత వాషింగ్టన్ లోని చట్ట సభ సభ్యులతో సమావేశం కానున్నారు. శాన్ ఫ్రాన్సిస్కో, వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్ నగరాల్లో రాహుల్ గాంధీ పర్యటించనున్నారు. జూన్ 4న న్యూయార్క్‌లో బహిరంగ సభతో తన పర్యటనను ముగించబోతున్నాడు. రాహుల్ గాంధీ నిజమైన ప్రజాస్వామ్యం దృక్పథాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పర్యటన ఉందని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఛైర్‌పర్సన్ శామ్ పిట్రోడా అన్నారు. ఢిల్లీ కోర్టు క్లియరెన్స్ ఇచ్చిన రెండు రోజుల తర్వాత రాహుల్ గాంధీకి ఆదివారం కొత్త సాధారణ పాస్‌పోర్ట్ లభించింది. ఎంపీగా అనర్హత వేటు పడటంతో ఆయన డిప్లొమాటిక్ పాస్ పోర్టు సరెండర్ చేసి సాధారణ పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నాడు.

# విమర్శకులకు అభివృద్దే మా సమాధానం



(మొదటి పేజి తరువాయి) కీర్తి గడిస్తోందని, కేసీఆర్ ప్రధానమంత్రి కావలన్నదే ప్రజల ఆకాంక్ష అని వెల్లడించారు. అప్పుడే ఆయన సారథ్యంలోనే అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలవుతాయన్నారు. మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఏపీతో సహా అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ పథకాలు అమలు చేయాలని కోరుతున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు శత్రువులన్నారు. వారి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పథకం చూపాలన్నారు. సంపద పెంచడం, పేదలకు పంచడమే కేసీఆర్‌కు మాత్రమే తెలుసన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న మోదీకి అభివృద్ధి గురించి ఏం తెలుసని అన్నారు. దేశాన్ని పోషిస్తున్న ఐదు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటైతే.. సొమ్ము రాష్ట్రాలది, సోకు మోదీది అన్నట్లుగా మారిందన్నారు. పిల్లలు తాగే పాలపైనా జీఎస్టీ విధించిన ఘనుడు మోదీ. వచ్చే ఎన్నికల్లోనూ చెడుపై మళ్లీ మంచే గెలవాలి. కేసీఆర్ హ్యాట్రిక్ గెలుపే తెలంగాణకు నిజమైన పండుగ కావాలన్నారు. అన్నిరంగాల్లో తెలంగాణ రాష్ట్రమే నంబర్ వన్ అని, సంక్షేమ పథకాలు అత్యధికం గా అమలు చేస్తున్న కేసీఆర్‌లాంటి దమ్మున్న సీఎం దేశంలోనే లేరని బిగాల అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత కరెంటొచ్చిందని, ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లొచ్చా యని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుపడ్డాయని, ఆ చెరువుల్లో చేపలు పెరుగుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగొచ్చిందని, గొర్రెల సంపదతో గొల్లకురుమల వాకిళ్లు కళకళలాడుతున్నాయని వివరించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండిళ్లు జరుగుతున్నాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు పట్టిన చీడ అని, కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోకుండా విమర్శలు చేయడం పనిగా పెట్టు కున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని, సమష్టిగా కృషిచేసి మూడోసారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవాలని మంత్రి కోరారు. కెసిఆర్ మాత్రమే రాష్ట్రానికి, దేశానికి దిశా నిర్దేశం చేయగల నాయకుడని అన్నారు.

# ధోని గోల్డెన్ డకౌట్‌పై లిటిల్ మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు



ప్రపంచ క్రికెట్ అభిమానుల ఆదరణను పొందిన ఐపీఎల్ 16వ సీజన్ ముగిసింది. మంగళవారం జగిగిన ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ మీద చెన్నై సూపర్ కింగ్స్ ఉత్కంఠభరిత విజయం సాధించిన సంగతి తెలిసిందే. తద్వారా ఐపీఎల్‌లో అత్యధిక టైటిల్స్ నెగ్గిన జట్టుగా ముంబై రికార్డును ధోని సేన సమం చేసింది. అయితే డిఫెండింగ్ చాంపియన్స్ హోదాలో ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్.. ఫైనల్ మ్యాచ్ చివరి దశలో చతికిలపడిపోయింది. ముఖ్యంగా చెన్నై అల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆడిన హీరోయిక్ ఇన్నింగ్స్ ముందు గుజరాత్ టీమ్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా, కెప్టెన్ హార్దిక్ పాండ్యా, బౌలర్ల అంచనాలు, ఎత్తులు పనిచేయలేదు. ఫలితంగా చెన్నై ఖాతాలోకి మరో టైటిల్ వచ్చి చేరింది. మరోవైపు ఈ మ్యాచ్‌లో చెన్నై సాధించిన అనూహ్య విజయంపై కెప్టెన్ ఎంఎస్ ధోనీ కూడా తొలిసారిగా చాలా భావోద్వేగానికి గురయ్యాడు. విన్నింగ్ షాట్స్ కొట్టిన సర్ జడేజాను గాల్లోకి ఎత్తుకొని సంతోషంతో కన్నీరు పెట్టుకున్నాడు. అయితే చెన్నై సూపర్ కింగ్స్ కప్ గెలిచినందుకు తనకు సంతోషంగా ఉన్నప్పటికీ ధోని పని మాత్రం తనకు బాధ కలిగిస్తోందని టీమిండియా మాజీ ప్లేయర్ సునీల్ గవాస్కర్ తెలిపాడు. 'ఫైనల్ మ్యాచ్‌లో ధోని బ్యాట్ నుంచి విన్నింగ్ రన్స్ వచ్చి ఉంటే.. అది ఇంకా బాగుండేది. అయితే ధోని టీమ్ ప్లేయర్ కనుక విజయం పట్ల బాగానే సంతోషిస్తాడు. టోర్నీ ఫైనల్‌లో సిక్సర్ల మోత మోగించాల్సిన ధోని తొలి బంతికే అవుటై వెనుతిరగడం చాలా బాధగా ఉంది. కానీ మనం గెలవడమే ముఖ్యం కదా. మనం సెంచరీ చేసినా, 5 వికెట్లు తీసుకున్నా టీమ్ ఓడిపోతే సర్వం వృథా. కానీ టీమ్ గెలిచిన మ్యాచ్‌లో మనం సున్నా పరుగులకే అవుటైనా లేదంటే 40–50 పరుగులు చేసినా అది చాలా గొప్ప' అంటూ లిటిల్ మాస్టర్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు. కాగా, ఫైనల్ మ్యాచ్‌లో 14 బంతులకు 22 పరుగులు అవసరమైనప్పుడు ధోనీ క్రీజులోకి వచ్చాడు. విశేషమేమిటంటే.. ఎప్పుడూ జడేజా తర్వాత 8వ స్థానంలో బ్యాటింగ్‌కి వచ్చే ధోని.. ఆ మ్యాచ్‌లో ఆరో బ్యాటర్‌గా వచ్చాడు. అయితే ఫైనల్‌లో ఒక్క పరుగు కూడా చేయకుండానే క్యాచ్ ఔట్ అయ్యి.. తొలి బంతికే పెవిలియన్ చేరాడు. ఈ క్రమంలో ధోని సూపర్ ఇన్నింగ్స్ ఆడి ఉంటే అద్దిరిపోయేదని సన్నీతో పాటు అభిమానులు కూడా అభిప్రాయపడుతున్నారు.

## నెహ్రా, హార్దిక్ సలహాలె కొంపముంచాయా??

ఐపీఎల్ 16వ సీజన్ ట్రోఫీని డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ చేజేతులా పోగొట్టుకుంది. ఆఖరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 5 వికెట్ల తేడాతో ఓడింది. తద్వారా చెన్నై సూపర్ కింగ్స్ 5వ ట్రోఫీని తన ఖాతాలో వేసుకుంది. అయితే మ్యాచ్ ఆద్యంతం గుజరాత్ టైటాన్స్ ఆధిపత్యం చెలాయించినా.. చివరి రెండు బంతుల్లో తడబడి ట్రోఫీని చేజార్చుకుని రన్నరప్‌గా నిలిచింది. అయితే చివరి ఓవర్లో గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా, కెప్టెన్ హార్దిక్ పాండ్యా కనబర్చిన అత్యుత్సాహమే ఆ జట్టు కొంపముంచిందంటూ నెటిజన్లు, ఆ టీమ్ ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. తమదైన కోచింగ్, కెప్టెన్సీతో జట్టుకు విజయాలు అందించి, అరంగేట్ర సీజన్‌లోనే టీమ్‌ని ఛాంపియన్‌గా నిలబెట్టిన నెహ్రా–పాండ్యా.. చివరి మ్యాచ్‌లో జట్టు ఓటమికి కారణమయ్యారని అంటున్నారు. ఐపీఎల్ 2023 సీజన్ ఆద్యంతం తనదైన జోరును కొనసాగించిన నెహ్రా.. ఫుట్‌బాల్ కోచ్ మాదిరి బౌండరీ లైన్ వద్ద నిలబడి పదే పదే ఆటగాళ్లతో మాట్లాడుతూ కీలక సలహాలు ఇస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలో నెహ్రా కోచింగ్‌ను వీరేంద్ర సెహ్వాగ్ వంటి మాజీ క్రికెటర్లు విమర్శించినా.. అతను పట్టించుకోలేదు. విభిన్నరీతి కోచింగ్‌తో 16వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌ను టేబుల్ టాపర్‌గా నిలబెట్టడమే కాకుండా.. క్వాలిఫయర్–1లో ఓడినా రెండో క్వాలిఫయర్‌లో గెలిపించి ఫైనల్ చేరేలా చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లోనూ నెహ్రా తన మార్క్ కోచింగ్‌ను చూపించాడు. ఇదే తరహాలో కెప్టెన్‌గా హార్దిక్ రాణించాడు. అయితే ఫైనల్ మ్యాచ్ చివరి దశలో నెహ్రా అత్యుత్సాహం ప్రదర్శించాడు. మోహిత్ శర్మ వేస్తున్న చివరి ఓవర్‌లో 13 పరుగులు అవసరమైన సమయంలో కూడా చెన్నై తరఫున బిగ్ షాట్స్ ఆడేందుకు జడేజా తడబడుతున్నాడు. అలా తొలి 4 బంతుల్లో 3 పరుగులే ఇచ్చిన మోహిత్ శర్మ మంచి మూమెంటమ్‌తో బౌలింగ్ చేస్తున్నాడు. కానీ అప్పుడే ఆశిష్ నెహ్రా కోచ్‌గా హద్దు దాటి మరీ కలగజేసుకున్నాడు. అదే సమయంలో నెహ్రాతో కెప్టెన్ హార్దిక్ కూడా కలిసి మోహిత్ శర్మకు వరుసగా అనవసర సలహాలు ఇచ్చి, అతన్ని ఒత్తిడిలో పెట్టాడు. మోహిత్ వేయాల్సిన చివరి ఓవర్ ఐదో బంతికి ముందు వాటర్ బాయ్‌తో అతనికి ప్రత్యేక సందేశం పంపి, బౌలింగ్ ప్రణాళికలో మార్పు చేయాలని సూచించేలా మాట్లాడాడు నెహ్రా. చివరి రెండు బంతులు వేసేందుకు మోహిత్ టైమ్ తీసుకోవడంతో జడేజా ఊపిరి తీసుకున్నాడు. ఒత్తిడిని పక్కనపెట్టి స్వేచ్ఛగా భారీ షాట్లు ఆడగలిగాడు. నాలుగు బంతులను కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన మోహిత్ శర్మ.. నెహ్రా అనవసర సూచనలతో పాటు హార్దిక్ పాండ్యా చిట్ చాట్‌తో మరింత ఒత్తిడికి గురయ్యాడు. చెన్నై విజయానికి 2 బంతుల్లో 10 పరుగులు అవసరమైన సమయంలో.. మోహిత్ యార్కర్ వేసే ప్రయత్నంలో ఐదో బంతి స్లాట్‌లో పడగా జడేజా లాంగాన్ దిశగా అవసరమైన సమయంలో సిక్సర్ బాదాడు. దీంతో మరింత ఒత్తిడికి గురైన మోహిత్ శర్మ.. చివరి బంతిని లైన్ మిస్సై లెగ్ స్టంప్ దిశగా లో ఫుల్ టాస్ వేయగా.. జడేజా షార్ట్ ఫైన్ లెగ్ దిశగా బౌండరీ రాబట్టి చెన్నై సూపర్ కింగ్స్‌ని విజయ తీరాలకు చేర్చాడు. మోహిత్ శర్మకు ఎలాంటి సూచనలు చేయకుండా అలానే వదిలేస్తే అతను కట్టుదిట్టంగా వేసేవాడని ఫ్యాన్స్ అభిప్రాయపడుతూ.. కోచ్ నెహ్రాపై ఇంకా కెప్టెన్ హార్దిక్‌పై మండిపడుతున్నారు.

## కొత్త స్టేడియంలో త్వరగానే సమస్య పరిష్కారమవుతుందను కుంటున్నా

బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు స్నేహాశిష్ గంగూలీ



కోల్‌కతా: ఐపీఎల్ ఫైనల్‌కు ఊహించని విధంగా వర్షం అంతరాయం కలిగించింది. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆదివారం మ్యాచ్ సాధ్యం కాకపోవడంతో రిజర్వ్‌డే రోజు నిర్వహించాల్సి వచ్చింది. మైదానాన్ని పూర్తిగా కప్పే వ్యవస్థ లేకపోవడం వల్ల రిజర్వ్‌డే రోజు మ్యాచ్ ఆలస్యమైంది. మ్యాచ్‌కు ఉపయోగించని పిచ్‌లు బురద మయం కావడంతో.. వాటిని ఆరబెట్టేందుకు గ్రౌండ్స్‌మన్ తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు స్నేహాశిష్ గంగూలీ మాట్లాడుతూ.. "కొత్త స్టేడియంలో త్వరగానే సమస్య పరిష్కారమవుతుందని అనుకుంటున్నా. ఈడెన్ గార్డెన్స్‌లోలా వర్షం వచ్చినప్పుడు మొత్తం మైదానాన్ని కప్పేలా కవర్లు ఏర్పాటు చేసుకోవాలి. ప్రపంచకప్ ఆరంభంలోపు సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నా" అని స్నేహాశిష్ అన్నాడు. ప్రస్తుతం దేశంలోని క్రికెట్ స్టేడియాల్లో మైదానాన్ని పూర్తిగా కప్పే వ్యవస్థ ఈడెన్‌గార్డెన్స్‌లో మాత్రమే ఉంది. 2016 టీ20 ప్రపంచకప్ సందర్భంగా భారత్, పాకిస్థాన్ మ్యాచ్ ఆరంభానికి ముందు రెండున్నర గంటలపాటు వర్షం అంతరాయం కలిగించినా.. కేవలం రెండు ఓవర్ల కోతతో అక్కడ మ్యాచ్ నిర్వహించారు.

## ఆసియా కప్ వేదిక మార్పు



ఆసియా కప్ 2023 ఆతిథ్యం ప్రస్తుతం సందిగ్ధంలో పడింది. అయితే దీనిపై త్వరలో ఓ కీలక ప్రకటన రావొచ్చని తెలుస్తోంది. బీసీసీఐ గతంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు హైబ్రిడ్ మోడల్‌ను తిరస్కరించింది. ఇప్పుడు ఆసియా కప్ 2023 ఆతిథ్యాన్ని పాకిస్థాన్ నుంచి లాక్కోవచ్చని భావిస్తున్నారు. అదే సమయంలో, శ్రీలంక ఆసియా కప్‌కు ఆతిథ్యం ఇవ్వవచ్చని తెలుస్తోంది. ఆసియా కప్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి శ్రీలంక క్రికెట్ బోర్డు సిద్ధంగా ఉన్నట్లు మీడియాలో వస్తున్నాయి. ఇటీవలే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు హైబ్రిడ్ మోడల్‌ను సూచించింది. ఈ హైబ్రిడ్ మోడల్ ప్రకారం, పాకిస్తాన్ ఆసియా కప్‌కు ఆతిథ్యం ఇవ్వవొచ్చని తెలుస్తోంది. అయితే భారత క్రికెట్ జట్టు తటస్థ వేదికలో ఆడొచ్చని పేర్కొంది. అంటే, బంగ్లాదేశ్, శ్రీలంక, దుబాయ్ లేదా పాకిస్తాన్‌కు బదులుగా ఏదైనా తటస్థ వేదికలో తన మ్యాచ్‌లను ఆడటానికి భారతదేశానికి అవకాశం ఉంది. అయితే %దీజజ×% పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సూచనను తిరస్కరించింది. ఇప్పుడు ఆసియా కప్ 2023 శ్రీలంకలో నిర్వహించవచ్చని వస్తున్నాయి. దీనితో పాటు త్వరలో భారీ ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మొదటి ప్రతిపాదన: ఆసియా కప్ టోర్నమెంట్ పాకిస్థాన్‌లో నిర్వహించాలి. అయితే భారత జట్టు తటస్థ వేదికలో పాక్‌తో ఆడొచ్చు. రెండవ ప్రతిపాదన: ఆసియా కప్ టోర్నీని రెండు భాగాలుగా విభజించనున్నారు. తొలి రౌండ్ మ్యాచ్‌లకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుండగా.. ఈ రౌండ్‌లో భారత్‌తో మ్యాచ్‌లు ఉండవు. నిజానికి రెండో రౌండ్‌లో ఆయా టీంలతో భారత జట్టు ఆడుతుంది. అలాగే టోర్నీ ఫైనల్ మ్యాచ్ తటస్థ వేదికపై జరుగుతుంది.







# బ్రో మూవీలో స్పెషల్ సాంగ్



టాలీవుడ్‌లో ఇప్పుడున్న స్టార్ హీరోల్లో ఎక్కువ మంది మెగా ఫ్యామిలీకి చెందిన వారే అన్న విషయం తెలిసిందే. అందుకే ఈ కుటుంబం నుంచి వచ్చిన హీరోలు మల్టీస్టారర్ మూవీలు చేయాలని ఫ్యాన్స్ ఎప్పటి నుంచో కోరుకుంటోన్నారు. వాళ్ల ఆశలను నిజం చేస్తూ ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్.. సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ కలిసి 'బ్రో అనే సినిమాను చేస్తోన్నారు. తమిళంలో సూపర్ డూపర్ హిట్ అయిన 'వినోదయ సీతమ్'కు ఇది రీమేక్‌గా తెరకెక్కుతోంది. ఈ సినిమాను ప్రముఖ నటుడు, దర్శకుడు సముద్రఖని ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తోన్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న 'బ్రో మూవీలో మెగా హీరోలు కలిసి చేస్తున్నారని తెలిసినప్పటి నుంచే దీనిపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. అందుకు తగ్గట్లుగానే ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా, శరవేగంగా తీస్తున్నారు. ఇలా ఇప్పటికే దీనికి సంబంధించిన చాలా వరకూ షూటింగ్‌ను కూడా పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఓ కీలకమైన షెడ్యూల్‌ను జరుపుతున్నారు. ఇందులో పవన్ కల్యాణ్, సాయి ధరమ్ తేజ్ కూడా పాల్గొంటున్నారు. ఇందులోనే ఓ స్పెషల్ సాంగ్‌ను సైతం షూట్ చేయబోతున్నారని తాజాగా తెలిసింది. పవన్ కల్యాణ్ – సాయి ధరమ్ తేజ్ కలిసి నటిస్తోన్న 'బ్రో మూవీలో స్పెషల్ సాంగ్ హైలైట్‌గా ఉండబోతుందని ఇప్పటికే ఓ న్యూస్ లీకైంది. తాజా సమాచారం ప్రకారం.. గతంలో వచ్చిన 'గుడుంబా శంకర్' మూవీలోని 'కిల్లి కిల్లి కిల్లి నమిలాక బాగున్నదే నాగమల్లి' అనే సాంగ్‌కు ఇది రీమిక్స్‌గా వస్తుందట. ఇప్పటికే దీనికి సంబంధించిన ట్యూన్‌ను మ్యూజిక్ డైరెక్టర్ థమన్ రెడీ చేసేశాడని తెలిసింది. ఇందులో దిశా పటానీ లేదా శృతి హాసన్ డ్యాన్స్ చేయబోతున్నారని తెలిసింది. ఈ పాటలో పవన్, తేజ్ ఇద్దరూ అదిరిపోయే స్టెప్పులు వేస్తారని టాక్. మెగా హీరోల కాంబోలో వస్తున్న 'బ్రో చిత్రంలో కేతిక శర్మ, ప్రియా ప్రకాశ్ వారియర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ చిత్రానికి త్రివిక్రమ్ డైలాగ్స్, స్క్రీన్‌ప్లేకు వర్క్ చేస్తున్నారు. థమన్ సంగీతం ఇస్తున్నాడు. దీన్ని జూలై 28న విడుదల చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.

# కమల్ 150 కోట్ల రెమ్యునరేషన్

న్ ఇండియా స్టార్ ప్రభాస్ చేస్తున్న సినిమాల్లో "ప్రాజెక్ట్ కే" ఒకటి..



నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా అప్డేట్ కోసం డార్లింగ్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ప్రజెంట్ శరవేగంగా షూటింగ్ జరుగుతున్న ఈ సినిమా ఇప్పటికే 75 శాతానికి పైగానే షూట్ పూర్తి చేసుకుంది.ఇప్పటికే పలు క్రేజీ పోస్టర్స్ తో పాటుగా ఇంట్రెస్టింగ్ మేకింగ్ వీడియోస్ కూడా రిలీజ్ చేసి ఈ సినిమాపై హైప్ పెంచేశారు.. అలాగే ఒక వైపు షూట్ పూర్తి చేసుకుంటూనే మరో వైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా ఏకకాలం లోనే పూర్తి చేస్తున్నారు.. ఇలా నాగ్ అశ్విన్ ఒక పర్ఫెక్ట్ ప్లాన్ తో ప్రేక్షకుల ముందుకు ఈ సినిమాను తీసుకు రావాలని కష్ట పడుతున్నారు. మిగిలిన బ్యాలెన్స్ షూట్ కూడా మరికొన్ని వారాల్లో పూర్తి చేసి అక్టోబర్ తర్వాత నుండి ప్రమోషన్స్ స్టార్ట్ చేయాలని మేకర్స్ ప్లాన్.. వచ్చే ఏడాది జనవరి లోనే ఈ సినిమా రిలీజ్ ఉండడంతో అప్పటికే హైప్ క్రియేట్ అయ్యేలా చేసేందుకు కూడా కసరత్తులు చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో దీపికా పదుకొనే, బిగ్ బి వంటి స్టార్స్ భాగం అయిన విషయం విదితమే.ఇక నిన్నటి నుండి ఈ సినిమాలో ఒక నెగిటివ్ రోల్ ఉందని దాని కోసం నాగ్ అశ్విన్ కమల్ హాసన్ ను ఒప్పించారని తెగ వార్తలు వైరల్ అవుతున్నాయి.. మరి ఈ రోల్ కోసం ప్రభాస్ కంటే కమల్ భారీ పారితోషికం అంటే ఏకంగా 150 కోట్లు అడిగారని టాక్ బయటకు వచ్చింది.. కానీ ఇందులో ఎంత వాస్తవం అనేది ఇప్పుడు క్లారిటీ వచ్చింది.తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం ఇవన్నీ రూమర్స్ అని తెలుస్తుంది.. కమల్ హాసన్ ఒకవేళ ఈ సినిమాలో ఉన్న కూడా అంత డిమాండ్ చేసే అవకాశం లేదని అంటున్నారు. దీంతో ఈ రూమర్స్ అన్ని అవాస్తవం అని తేలిపోయింది.. ఇక వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమాను రిలీజ్ చేయబోతుండగా.. ఈ సినిమాను అశ్వనీదత్ 500 కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in